# చేరువ

విజయవాడ పోలీస్ సమాచార స్రవంతి మాస పత్రిక

సంచిక - 29 మార్చి - 2021 పేజీలు : 4 వెల : అమూల్యం (ప్రైవేట్ సర్క్యులేషన్)


## మూడు వెండి సింహాల కేసులో అధికారులకు మరియు సిబ్బందికి నగదు రివార్డును ఇచ్చిన డి.జి.పి. గారు



పోలీస్ అధికారులు అత్యుత్తమ దర్యాప్తు ప్రమాణాలను, నైపుణ్యాలను కనబరిచి ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో మూడు వెండి సింహాల కేసును ఛేదించిన సిబ్బందికి మరియు అధికారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారి చేతుల మీదుగా నగదు రివార్డును ప్రధానం చేయడం జరిగింది.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యం భక్తులతో రద్దీగా ఉండి భక్తుల రాకపోకలు జరిగే ప్రాంతంలో వెండి రథానికి ఉన్న మూడు వెండి సింహాల అపహరణకు గురి కావడం రాష్ట్రంలో సంచలనం కల్గించడంతో పాటుగా భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి. శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్-2 డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., గారి పర్యవేక్షణలో వెస్ట్ జోన్ ఏ.సి.పి. డా. శ్రీ కె.హనుమంతరావు సారధ్యంలో వన్‌టన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వెంకటేశ్వర్లు దర్యాప్తులో వారి సిబ్బందితో ప్రత్యేక బృందం అయిన ఇబ్రహీంపట్నం క్రైమ్ ఎస్.ఐ. శ్రీ సేనాపతి శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావులను ఏర్పాటు చేసి ఈ కేసును ఛేదించి నిందితుడిని గుర్తించడం జరిగింది.

ఈ సందర్భంగా ది.02.03.2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రధాన కార్యాలయం, మంగళగిరి నందు గౌరవనీయులైన డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారి చేతుల మీదుగా నగదు రివార్డు మరియు ప్రశంసలను అందుకున్న అదికారులను మరియు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించి, ముమ్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ప్రోత్సహించడం జరిగింది.

శానిటైజర్ త్రాగి ప్రాణాలు పోగొట్టుకుంటున్న విషయము పై

## మెడికల్ షాపు ఓనర్స్అసోషియేషన్ వారితో సమావేశమైన నగర పోలీస్ కమిషనర్ గారు



విజయవాడ నగరంలో కొంత మంది ప్రజలు శానిటైజర్ త్రాగి తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్న కారణంగా వాటిని నివారించడానికి ముందస్తు రక్షణ చర్యలలో భాగంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా శానిటైజర్ ను విక్రయిస్తున్న మెడికల్ షాపు ఓనర్స్ అసోషియేషన్స్ , డ్రగ్ ఇన్ స్పెక్టర్స్, ఎస్.ఇ.బి.,మరియు ఎక్సైజ్ అధికారులకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు తగు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది.

## డాగ్ స్క్వాడ్ నూతన భవనం ప్రారంభించిన పోలీస్ కమీషనర్ గారు




పోలీసు జాగిలాలకు అద్భుతమైన ఘ్రాణశక్తి, అసమానమైన వినికిడి శక్తి వాటికి ఎటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం , పరికరాలు అవసరం లేదు. నేరస్థుడు వదిలివెళ్లిన ఒక చిన్న ఆధారం ఉంటే చాలు, నేరస్థుడుని పసిగట్టి ఇట్టే పట్టేస్తాయి. సంఘ విద్రోహ శక్తులు కనబడకుండా పెట్టే పేలుడు పదార్థాల గుట్టును రట్టు చేసి, భారీ ప్రాణ మరియు ఆస్థి నష్టాలను నివారిస్తాయి. విజయవాడ నగరంతో పాటు చుట్టు ప్రక్కల జిల్లాల్లో సంచలనం కలిగించి, సవాలుగా మారిన అనేక హత్యలు, దోపిడి మరియు దొంగతనాల నేర దర్యాప్తులో కీలక పాత్రను పోషించి వాటి చిక్కుముడులు విప్పిన దిట్టలు. సాహస కృత్యాలు, విన్యాసాలు ప్రదర్శించి పోలీసు ఉన్నతాధికారుల నుండి ప్రసంసలు అందుకున్నాయి. అవే మన విజయవాడ నగర ప్రజలకు సుపరిచితమైన పోలీస్ జాగిలాలు. పోలీసు విధుల్లో ఒక భాగమైన పోలీస్ జాగిలాలకు విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్ సముదాయంలో గతంలో ఉన్న భవనం పాతది కావడంతో నూతన హంగులతో సమకూర్చిన డాగ్‌స్క్వాడ్ క్రొత్త భవనం నిర్మించడం జరిగింది. ఈ క్రమంలో ది.26.03.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్. గారు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్ సముదాయంలో నిర్మించిన డాగ్‌స్క్వాడ్ నూతన భవనాన్ని ప్రారంభించి, పోలీస్ జాగిలాలకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్ లో మొత్తం-10 పోలీసు జాగిలాలు ఉండగా, వాటిని హత్యలు, దోపిడిలు మరియు దొంగతనాల నేర దర్యాప్తులో, పేలుడు పదార్థాలను పసిగట్టేందుకు మరియు విపత్తుల సమయంలో వినియోగించడం జరుగుతుంది. డాగ్ స్క్వాడ్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో లా & ఆర్డర్-2 డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరీ ప్రశాంతి, టెక్నికల్ వింగ్ డి.సి.పి. కుమారి ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి మరియు ఏ.డి. సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్ స్పెక్టర్ లు , డాగ్ స్క్వాడ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ దంపతులు

మహాశివరాత్రి వేడుకను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం రథోత్సవ కార్యక్రమం విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం వారు వైభవంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి పర్వదినం అనంతరం అనాదిగా వస్తున్న సాంప్రదాయం పద్ధతులు, ఆచార వ్యవహారాలను అనుసరించి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు కళ్యాణాన్ని అనంతరం ఉత్సవ మూర్తులను తీసుకుని వచ్చి, రథంపై అధిష్టింప చేస్తారు. అనంతరం వివిధ సాంస్కృతిక కళారూపాలు, నృత్యాల నడుమ దేవతా మూర్తులను రథంపై ఊరేగించే కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.





ఈ రథోత్సవం కార్యక్రమం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెనాల్ రోడ్డులో ప్రారంభమయ్యే వినాయకుని గుడి వరకు సాగుతుంది. ఈ రథోత్సవాన్ని వీక్షించేందుకు నగరం నుండే కాకుండా విజయవాడ పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు మరియు యాత్రికులు విచ్చేస్తారు.

ఈ సందర్భంగా ది. 12.03.2021వ తేదీన నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., దంపతులు ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



మార్చి 2020 మరియు మార్చి 2021 నెలలో నమోదైన

## నేరాల విశ్లేషణ

- హత్య, వరకట్న వేధింపులు మరియు ఆత్మహత్యకు ప్రేరేపించుట, వరకట్న చావులు, తీవ్రగాయాలు, మోసాలు, నమ్మకద్రోహం, ఇతర ఐపిసి నేరాలు 72.77% తగ్గించడం జరిగింది.
- సొత్తు కోసం హత్య, కల్పబుల్ హోమీసైడ్, దొంగతనాలు, రాత్రిపూట ఇంటి దొంగతనాలు, పగటి ఇంటి దొంగతనాలు, జేబు దొంగతనాలు, ఆటో మొబైల్ దొంగతనాలు, ఇతర దొంగతనాలు, గృహహింస, హత్యా ప్రయత్ననేరం, రోడ్డుప్రమాదాలలో మరణాలు, సాధారణ గాయాలు, మానభంగము, కిడ్నాపింగ్, రోడ్డు ప్రమాదాలలో సాధారణ గాయాలు, రోడ్డు ప్రమాదాలలో తీవ్రగాయాలు, 354 ఐపిసి నేరాలు 70.67% పెరుగుదల నమోదైనది.
- దోపిడి, వైర్ల దొంగతనాలు, అల్లర్లు, పశువుల దొంగతనాలు, రెండో వివాహము, సైకిల్ దొంగతనాలు, ఆత్మహత్యకు ప్రేరేపించుట, దొంగనోట్ల ముద్రణ నేరాలు నియంత్రణలో వున్నవి.

## నేరాల నివారణ, తగ్గుదలలో విజయవాడ సిటీ పోలీసుల చర్యలు

- పగలు మరియు రాత్రి సమయాలలో పటిష్టమైన గస్తీ
- నేర నివారణకు ప్రత్యేకముగా క్రైమ్ బృందాలతో రాత్రి సమయాలలో గస్తీ
- సమర్ధవంతంగా వాహనముల తనిఖీలు
- అనుమానితులు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పోలీసు స్టేషన్ స్థాయిలో నిఘా
- అత్యవసర పోలీసు సేవలైన డయల్ 100, ఈ–రక్షా సేవలు ఆరు నిముషాల లోపు పోలీసులు అందుబాటులో వుంటారు.
- సీసీటీవీల ద్వారా అన్ని ముఖ్యమైన ప్రాంతాలపై నిఘా
- "లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం" (LHMS) సమర్ధవంతంగా అమలు
- "చేరువ" కార్యక్రమము ద్వారా ప్రజలలో నేర నియంత్రణపై అవగాహన
- పోలీసు ఇంటర్సెప్టర్ వాహనాల ద్వారా 24 గంటలు ప్రజలకు అందుబాటులో విజిబుల్ పోలీసింగ్


## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు




విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన మున్సిపల్ కార్పోరేషన్ మరియు నగర పంచాయతీ ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు పాల్పడి ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించే వ్యక్తులపై, ఎన్నికల సంఘం తెలియజేసిన నియమ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేందుకు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించారు. అదేవిధంగా ప్రజలందరూ వారి వారి ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకున్నారు అని తెలియచేయడం జరిగింది.

## పట్టపగలు ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడిన అంతర్‌రాష్ట్ర నేరస్థుల అరెస్ట్

### నిందితుల వద్ద నుండి సుమారు రూ. 5 లక్షల విలువైన బంగారం, వెండి మరియు నగదు స్వాధీనం



ది. 01.03.2021వ తేదీన విజయవాడ సి.సి.ఎస్., పోలీసులకు రాబడిన సమాచారం మేరకు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పంజా సెంటర్ సమీపంలో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను సి.సి.ఎస్. వెస్ట్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.రామ్ కుమార్ అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు భవానీపురం, పటమట మరియు మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలలో పగటి సమయాల్లో ఇళ్ళ తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వీరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు మరియు నగదు మొత్తం కలిపి సుమారు రూ.5 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :** 1)మహారాష్ట్ర, షోలాపూర్ జిల్లా, పండరీపురం గ్రామానికి చెందిన ముస్తఫా బోనా షకీల్ అన్సారీ (@) బోన, @ ముస్తఫా. 2) విజయవాడ, కబేళాకు చెందిన మహ్మద్ ఆలీ అన్సారీ @ఆలీ.

## గంజాయి అమ్మకాలు మరియు సేవించడం వలన జరుగుతున్న అనర్థాల గురించి తీసుకున్న చర్యలు




గత కొంత కాలంగా విజయవాడ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గంజాయి రవాణా మరియు సేవించిన వారిపై నగర టాస్క్‌ఫోర్స్‌వారు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో గంజాయి అమ్మకాలు పెద్ద ఎత్తున కొనుగోలు, అమ్మకాలు మరియు సేవించడం ఒక దురాచారంగా మారిపోయింది. ఈ క్రమంలో కమీషనర్ గారి ఆదేశాల మేరకు నగర టాస్క్‌ఫోర్స్ ఎ.డి.సి.పి. శ్రీ కె.వి. శ్రీనివాసరావు మరియు వారి సిబ్బంది గంజాయి అక్రమ రవాణా మరియు సేవించేవారికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**గత మూడు సంవత్సరాల కాలంలో తీసుకున్న చర్యలు:**

- 2019వ సంవత్సరంలో 47–గంజాయి కేసులు, 132 మంది నిందితులు, సుమారు రూ.61,39,000/–లు విలువ గల 877–కేజీల గంజాయి. అలాగే 1–డ్రగ్ కేసు, 7–నిందితులను మరియు ఎమ్.డి.ఎమ్.ఎ–14గ్రా డ్రగ్ స్వాధీనం.
- 2020వ సంవత్సరంలో 73–గంజాయి కేసులు, 161–మంది నిందితులు, సుమారు రూ.3,08,43,000/–లు విలువ గల 4,406–కేజీల గంజాయి, అలాగే 2–డ్రగ్ కేసులు, ఏడుగురు నిందితులను మరియు ఎల్.ఎస్.డి–6 స్ట్రిప్స్, ఎమ్.డి.ఎమ్.ఎ–17గ్రా డ్రగ్ స్వాధీనం.
- 2021వ సంవత్సరంలో 18–గంజాయి కేసులు, 35 మంది నిందితులు, సుమారు రూ. 1,20,26,000/–లు విలువ గల 1,718–కేజీల గంజాయితో పాటుగా లిక్విడ్ గంజాయి బాటిల్స్ సుమారు రూ. 1,17,000/–లు విలువ గల 510 గ్రాములు లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## విజయవాడ పోలీసుల సమగ్ర దర్యాప్తు - వేగవంతంగా శిక్షలు

- ✔ నున్న పి.ఎస్ నందు 2016 సం.లో వివాహిత పై హత్యాచారానికి పాల్పడిన కేసులో దేవరకొండ సాంబశివ రావు (32) కు మహిళా సెషన్స్ కోర్టు వారు 7 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్ష మరియు 250/– జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ భవానీపురం పి.ఎస్ నందు 2015 సం.లో వివాహిత మృతికి కారణమైన కేసు లో నిందితులు నక్కా శివన్నారాయణ(27) (మృతురాలి భర్త), నక్కా జయమ్మ (మృతురాలి అత్త) మరియు నక్కా జమలయ్య (మృతురాలి మామ)కు మహిళా సెషన్స్ కోర్టు వారు 3 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్ష మరియు 500/– జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ అజిత్ సింగ్ నగర్ పి.ఎస్ నందు 2021 సం.లో దొంగతనం చేయడానికి పాల్పడిన కేసు లో సత్యనారాయణ (36) కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు 1 సంవత్సరం జైలు శిక్ష మరియు 2,000/– జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ భవానీపురం పి.ఎస్ నందు 2015 సం.లో నిర్లక్ష్యంగా లారీ నడిపి ఒక వ్యక్తి మృతికి కారణమైన కేసు లో షేక్ ఖాజావలి (39)కు 3వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు వారు 6 నెలల జైలు శిక్ష మరియు 2,000/–జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ అజిత్ సింగ్ నగర్ పి.ఎస్ నందు 2020 సం.లో రాత్రి సమయం లో ఇంటి దొంగతనం కేసు లో రాజేష్ (34) కు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మునిసిఫ్ కోర్టు వారు 6 నెలల జైలు శిక్ష మరియు 1,000/– జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.
- ✔ పెనమలూరు పి.ఎస్ నందు 2015 సం.లో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి బలవంతంగా వివాహము చేసుకున్నకేసు లో దేవరకొండ దుర్గా ప్రసాద్(21) కు మహిళా సెషన్స్ కోర్టు వారు 6 నెలల జైలు శిక్ష మరియు 100/– జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

## అంతర్ రాష్ట్ర మోటారు వాహనాల దొంగతో పాటు రిసీవర్ అరెస్ట్

### రూ. 20 లక్షల విలువైన 31 మోటారు సైకిళ్ళు ఒక టాటా ఏస్ గూడ్స్ వ్యాన్ స్వాధీనం

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణలో భాగంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిల్లో ముమ్మరమైన గస్తీ ఏర్పాటు చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం వలన ఈ మధ్య కాలంలో వివిధ కేసులలో నేరగాళ్లను అరెస్ట్ చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో ది. 05.03.2021వ తేదీన అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి సుమారు రూ.20 లక్షల విలువైన 31 మోటారు సైకిళ్ళు మరియు ఒక టాటా ఏస్ గూడ్స్ ఆటో స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు** :

1) ప్రధాన నిందితుడు అయిన కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, మంటాడకు చెందిన పాతూరి సాయిశేఖర్ అలియాస్ పోట్రు సాయి శేఖర్ (52 సం.)

2) రిసీవర్ అయిన గుంటూరు జిల్లా, కారంపూడి మండలం, లక్ష్మీపురంకు చెందిన కేతవాత్ రవితేజునాయక్ అలియాస్ రవి (25 సం)

**స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు :** 31 మోటారు సైకిళ్ళు మరియు ఒక టాటా ఏస్ గూడ్స్ ఆటో మొత్తం కలిపి రూ. 20 లక్షల విలువ.

# మహిళా దినోత్సవ



మహిళా దినోత్సవం మొదటిసారి 1911లో మొదలు పెట్టి రెండు సంవత్సరాల తర్వాత 1913 లో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మార్చారు.మహిళా దినోత్సవం అనేది మహిళా సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక మరియు రాజకీయ విషయాలు జరుపుకునే రోజుగా ప్రారంభించారు.

ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా మరియు సంవత్సరంలో ముఖ్యమైన రోజుగా జరుపుకుంటున్నారు ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం:

- మహిళల విజయాలు జరుపుకోవడం,
- మహిళల సమానత్వం గురించి అవగాహన పెంచుకోవడం,
- వేగవంతమైన లింగ సమానత్వం,
- స్త్రీ-కేంద్రీకృత స్వచ్ఛంద సంస్థల కోసం నిధుల సేకరణ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు విజయవాడ సిటీ పోలీస్ వారు మహిళల కోసం వివిధ పథకాలు మొదలుపెట్టారు.

1) దిశ మహిళా పోలీస్ స్టేషన్, దిశ యాప్
2) మహిళా మిత్రా, సైబర్ మిత్రా
3) మహిళా రక్షణ కేంద్రం

### దిశ మహిళా పోలీసు స్టేషన్:-

ఫిబ్రవరి 8, 2020న రాజమహేంద్రవరంలో ఆంధ్రప్రదేశ్ లో మొదటి దిశ మహిళా పోలీస్ స్టేషన్, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో మహిళలకు సహాయం చేయడానికి దిశ మొబైల్ యాప్ మరియు మహిళలు సమీప పోలీసులను అప్రమత్తం చేసే SOS ను ప్రారంభించారు. లైంగిక వేధింపులు (అత్యాచారాలు) మరియు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం, మహిళలకు త్వరితగతిన న్యాయం చేయడమే లక్ష్యంగా దిశ మహిళా పోలీస్ స్టేషన్లను ప్రారంభిస్తూ కొత్తగా పోలీస్ స్టేషన్లో కౌన్సిలర్, వైద్య మరియు శాస్త్రీయ ఆధారాలను సేకరించడానికి మొబైల్ కిట్లు మరియు స్టేషన్ లకు వచ్చే బాధితులకు సహాయం చేయడానికి కేర్ తీసుకునే వారిని కూడా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాలలో మరియు కమిషనరేట్ లలో ఇలాంటి పోలీస్ స్టేషన్లను అదేవిధంగా 13 ప్రత్యేక దిశా కోర్టు లను ఏర్పాటు చేయడం జరిగింది. చట్టం ప్రకారం, లైంగిక నేరాల కేసులపై దర్యాప్తు రికార్డు సమయం నుండి ఏడు పని దినాలలోపు పూర్తి కావడం మరియు చార్జిషీట్ దాఖలు చేసిన తేదీ నుండి 14 పని దినాలలో విచారణను ముగించాలి.

### మహిళా మిత్రా, సైబర్ మిత్రా:-

పోలీస్ స్టేషన్లకు దూరంగా ఉన్న నిశ్శబ్ద బాధితులకు, నిరాశకు గురైన మహిళలను చేరుకోవటానికి, మహిళలపై నేరాలను తగ్గించడానికి మరియు మహిళల సమస్యలను పరిష్కరించడానికి 'మహిళా మిత్రా' బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.మొత్తం 59 మునిసిపల్ కార్పొరేషన్ డివిజన్ లలో 1441 గ్రామాలలో మరియు పంచాయతీ స్థాయిలో ప్రతి బృందంలో స్థానిక మహిళలు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థలు వారు ఉంటారు. పోలీస్ కమ్యూనిటీ లెడ్ యాక్షన్ ప్రోగ్రాం



అంతర్జాతీయ మహిళాదినోత్సవము సందర్భముగా సి.పి.గారు, అడ్మిన్ డి.సి.పి. గారు మరియు మహిళలు వెలుగుకు చిహ్నంగా స్కైలాంతర్లు ఎగురవేశారు.

(CLAPP) యొక్క లక్ష్యం మహిళలకు ఉన్న వివిధ ఫిర్యాదులు స్టాకింగ్, కట్నం వేధింపులు, వ్యభిచారం మొదలైన వాటికి సంబంధించిన సమస్యలను మహిళా మిత్రా వింగ్ నిర్వహిస్తుంది, సైబర్ మిత్రా 27 జూలై 2017 న ప్రారంభించడం జరిగింది.ఈ సైబర్ మిత్రా మహిళలను సైబర్ క్రైమ్ ల నుండి రక్షించడమే లక్ష్యంగా పెట్టుకుంది., చాలా మంది మహిళలు పోలీస్ స్టేషన్ లోకి వెళ్లి ఫిర్యాదు చేయడానికి ఇష్టపడరు వారికి సహాయం చేయడానికి ఈ సైబర్ మిత్ర,మహిళా మిత్ర ప్రారంభించడం జరిగింది. వాట్సాప్ నంబర్: 9121211100 సదుపాయం కల్పించబడింది, తద్వారా వారి వివరాలను పంపించి ఫిర్యాదులు ఇవ్వడం మరియు వాటిని పరిష్కరించడానికి తగ్గ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

### మహిళా రక్షణ కేంద్రం:-

4 జూలై 2018 న డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్ నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రౌండ్-ది-క్లాక్ మహిళా రక్షణ కేంద్రం, సిటిజెన్ సర్వీసెస్ సెంటర్ను ప్రారంభించారు. ఈ కేంద్రంలో మహిళా కార్యకర్తలు, కౌన్సెలర్లు, మనోరోగ వైద్యుడు, న్యాయవాదులు మరియు పోలీసులు ఉంటారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళలు మహిళా పోలీస్ స్టేషన్లోని కేంద్రం ద్వారా సహాయం పొందడం లేదా 1091 లేదా 100 డయల్ చేయవచ్చు. చాలా మంది మహిళలు పోలీస్ స్టేషన్లను సందర్శించడానికి వెనుకాడతారు కాబట్టి బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను అందించడంతో పాటు, ఈ కేంద్రంలో పోలీసుల సత్వర స్పందన బృందాలు కూడా ఉన్నాయి "అత్యవసర సందర్భాలలో, ప్రత్యేక బృందాలను బాధితుడి దగ్గరకు పంపించి చర్యలు తీసుకుంటారు".

మహిళలకు టోల్ ఫ్రీ నెంబర్:-

* 100 ఫిర్యాదులను నమోదు చేయడానికి.
* 9121211100 సైబర్ మిత్రా.
* 1091 మహిళా రక్షణ కేంద్రం
* దిశ యాప్ డౌన్ లోడ్ లింక్ https://play.google.com/store/apps/details?id=com.likhatech.disha

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ మరియు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు



ది.07.03.2021వ తేదీన సాయంత్రం పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్డ్ గ్రౌండ్ లో అడ్మిన్ డిసిపి శ్రీమతి డి.మేరీ ప్రశాంతి గారు కొవ్వొత్తుల ర్యాలీని మరియు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నగర పోలీస్ కమీషనర్ గారు కార్యక్రమానికి హాజరైన మహిళా సిబ్బంది, వారి కుటుంబాలు, హోంగార్డులు, గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, మహిళా మిత్ర సభ్యులు, చైల్డ్ లైన్ సభ్యులు, అలాగే వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్లు మరియు వారి సిబ్బందికి విజయవాడ పోలీస్ శాఖ తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

## అక్రమ మార్గంలో మద్యం తరలిస్తున్న & పేకాట నిందితులు అరెస్ట్

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు మరియు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమీషనర్ శ్రీ వినీత్ బ్రిజ్ లాల్ గారి ఆదేశాల మేరకు అక్రమ మద్యం, అక్రమ రవాణా మరియు పేకాట నియంత్రణకు విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో ఈనెల 14వ, 15వ తేదీలలో విజయవాడ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో మద్యం అక్రమ రవాణా మరియు పేకాట శిబిరాలపై వచ్చిన సమాచారం మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎం.సత్తి బాబు గారి ఆధ్వర్యంలో తనిఖీలు చేసి, అక్రమంగా మద్యం తరలిస్తున్న నిందితులను మరియు పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

| మద్యం కేసుల వివరాలు | |
|---|---|
| మొత్తం కేసులు | 30 |
| అరెస్టు అయిన ముద్దాయిలు | 47 |
| సీజ్ చేసిన వాహనాలు | 8 |
| సీజ్ చేసిన మద్యం | (లీ.) 1688 |

| పేకాట కేసుల వివరాలు | |
|---|---|
| మొత్తం కేసులు | 06 |
| అరెస్టు అయిన ముద్దాయిలు | 44 |
| వాహనాలు | 13 |
| స్వాధీన చేసుకున్న నగదు | రూ. 1,24,460 |

## 14 లక్షల విలువైన 139 కిలోల నిషేధిత గంజాయి పట్టుకున్న స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., మరియు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో కమీషనర్ శ్రీ వినీత్ బ్రిజ్ లాల్ గార్ల ఆదేశాల మేరకు ది.13.03.2021వ తేదీన వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం, రమేష్ నగర్ లో 9వ నంబరు జాతీయ రహదారి వద్ద జి కొండూరు నుండి సామర్లకోట వైపు వెళుతున్న AP 16 BG 0027 నెంబరు గల కారును తనిఖీ చేసి, కారులో అక్రమంగా తరలిస్తున్న సుమారు 14 లక్షల విలువైన 139 కిలోల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు విశాఖ జిల్లా, పాడేరుకు చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ తనిఖీలలో విజయవాడ ఎస్.ఇ.బి ఎ.డి.సి.పి మోకా సత్తిబాబు గారు ప్రత్యక్షంగా వారి సిబ్బందితో పాల్గొన్నారు.



# పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ చేస్తున్న ఇద్దరు పోలీసు అధికారులకు ది.31.03.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

### పదవీ విరమణ పొందిన వారి వివరాలు

| క్ర.సం. పేరు | హోదా | విధులు నిర్వహణ |
|---|---|---|
| (1) శ్రీ పి.యహో బాలా | ఏ.ఎస్.ఐ. (నెం-396) | పెనమలూరు పోలీస్ స్టేషన్ |
| (2) శ్రీ సి.హెచ్.వి.రెడ్డి | హెచ్.సి. (నెం-268) | పోలీస్ కంట్రోల్ రూమ్ |

పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన వారిని పోలీస్ కమీషనర్ గారు పూలమాలలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు



సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను వారిని అభినందించి వారికి పెన్షన్ బెనిఫిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరి ప్రశాంతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి.శ్రీ సి.హెచ్.రవికాంత్, ఎ.ఓ. శ్రీ టి.రంగారావు విజయవాడ పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ యమ్.సోమయ్య మరియు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కృష్ట మరియు అతి ఉత్కృష్ట సేవాపతకాలు పొందిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది

పోలీస్ శాఖలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో సమర్ధవంతంగా సేవలు అందించి, విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించిన 10 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఉత్కృష్ట మరియు అతి ఉత్కృష్ట సేవాపతకాలు పొందారు.

**ఉత్కృష్ట సేవాపతకాలు పొందిన వారు :**

1) శ్రీ ఎం.వి.వి. జగన్మోహనరావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
2) శ్రీ పి.సత్యానందం, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
3) పి.ఈ.పవన్ కుమార్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
4) శ్రీమతి సాహెరున్నీసా బేగం, మహిళా ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్
5) శ్రీ పి.ఏ.జె.మోహన్ కుమార్ (హెచ్ సి 1558)
6) శ్రీ కె.వి.వి.ఆంజనేయులు (హెచ్ సి 3116)

**అతి ఉత్కృష్ట సేవాపతకాలు పొందిన వారు :**

1) పదవీ విరమణ పొందిన శ్రీ ఎస్.కె.నవాబ్ జాన్, ఏ.డి.సి.పి.
2) పదవీ విరమణ పొందిన శ్రీ కె.బాల వెంకటేశ్వరరావు, ఏ.డి.సి.పి.
3) పదవీ విరమణ పొందిన శ్రీ టి.వి.నాగరాజు, ఏ.డి.సి.పి.
4) పదవీ విరమణ పొందిన శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్, ఏ.డి.సి.పి.

# హోంగార్డ్స్ కవాతును పరిశీలిస్తున్న నగర పోలీస్ కమీషనర్ గారు



ది.25.03.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., హోంగార్డ్స్ కవాతును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో హోంగార్డులు రేయింబవళ్ళు ఎంతో కష్టపడి సివిల్, ఏ.ఆర్., ఏ.పి.ఎస్.పి. సిబ్బందితో కలసి సమానంగా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా దృఢ సంకల్పంతో, అంకితభావంతో విధులు నిర్వహించారన్నారు. హోంగార్డులు ప్రస్తుతం పోలీసు శాఖలో అంతర్భాగంగా వుంటూ పోలీసులతో సమానంగా అన్ని రకాల విధులు నిర్వహిస్తూ సమాజానికి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా లాక్ డౌన్ సమయంలో డేటా ఎంటర్ చేయడంలో చురుగ్గా వ్యవహరించి సమవర్ధవంతంగా విధులు నిర్వహించిన 1. కె.వి.ఎన్.సుధాకర్ (హెచ్.జి-333) 2. ఎమ్.ఏ.రఫీ (హెచ్.జి-463) 3. కె.నాగరాజు (హెచ్.జి-788) 4. వై.సురేష్ బాబు (హెచ్.జి-222) లను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ బి.రామకృష్ణ, హోంగార్డు డి.ఎస్.పి. శ్రీ ఐ.మోహన్ కుమార్, హోంగార్డ్స్ ఆర్.ఐ. రామినేని శిరీష మరియు హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సాయం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మృతి చెందిన డి.గంగాధరరావు(ఎస్.ఐ-1205) , ఎ.రామారావు (హెచ్.సి.-92)ల కుటుంబాలకు భద్రత ప్రమాద భీమా ఎక్స్‌గ్రేషియా క్రింద ప్రభుత్వం నుండి మంజూరైన రూ.8,00,000/-ల కు మరియు గుండెపోటుతో మృతి చెందిన పి.కుటుంబరావు (హెచ్.సి-523), బి.సుధాకర్ (ఏ.ఎస్.ఐ.-1369)ల కుటుంబాలకు కార్పస్ ఫండ్ క్రింద ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 1,00,000/- లు మరియు భద్రత ప్రమాద భీమా ఎక్స్ గ్రేషియా రూ. 4,00,000/- లు ఎమ్.వి.వి.సత్యనారాయణ రాజు (పి.సి-3133) కుటుంబానికి ప్రభుత్వం నుండి మంజురైన వితంతు ఫండ్ రూ.50,000/- లను పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరీ ప్రశాంతి వారి కుటుంబాలకు అందించడం జరిగింది.




## శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన పోలీస్ కమీషనర్ గారు



ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ది.16.03.2021వ తేదీన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆంధ్రరాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాలు మరియు సేవలను స్మరించుకోవడం జరిగింది.

## ప్రతినిత్యం తనిఖీలు

### లాక్ డౌన్ సమయంలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నగర పోలీసులు తీసుకున్న చర్యలు

*వాహనాలపై లా అండ్ ఆర్డర్ పోలీసులు ఐ.పి.సి **188, 269, 270, 271** సెక్షన్ ల క్రింద తీసుకున్న చర్యలు*

- మోటర్ వాహనాల చట్టం క్రింద నమోదు చేసిన కేసులు: 59,349
  విధించిన జరిమానా: Rs.1,82,26,875/-

*మోటారు వాహనాల చట్టం క్రింద నగర పోలీసులు తీసుకున్న చర్యలు*

- ట్రాఫిక్ ఉల్లంఘన ఈ-చలానా కేసులు : 41,029
  విధించిన జరిమానా : Rs.1,41,90,865/-
- లా అండ్ ఆర్డర్ ఉల్లంఘన ఈ-చలానా కేసులు:18,320
  విధించిన జరిమానా : 40,36,010/-

*బ్లాక్ ఫిలింపై ప్రత్యేక తనిఖీలు*

- బ్లాక్ ఫిలిం ఉల్లంఘన కేసులు: 109
  విధించిన జరిమానా : Rs.1,05,700/-

*ప్రమాదకరమైన డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు*

- ప్రమాదకరమైన డ్రైవింగ్ కేసులు: 323
  విధించిన జరిమానా : Rs.2,44,400/-

*ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక తనిఖీలు*

- ట్రిపుల్ రైడింగ్ కేసులు: 4,150

విధించిన జరిమానా: Rs.13,30,800/-

*ఫేస్ మాస్క్ ధరించనివారిపై ప్రత్యేక తనిఖీలు*

- ఫేస్ మాస్క్ కేసులు: 16,712
  విధించిన జరిమానా: Rs.15,43,850/-
  (అర్బన్ : మాస్క్ కేసులు - 2,547, జరిమానా : 1,27,350/-)
  (రూరల్ : మాస్క్ కేసులు - 14,165, జరిమానా : 14,16,500/-)

విజయవాడ
పోలీస్ కమీషనరేట్
వాట్సాప్ నెంబర్
**7328909090**
@VjaCityPolice